## డిటెక్టివ్ కథల పోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథ

పరుగెత్తి వెనక్కిపోయే చెట్లనీ, గోపాలపట్నం కొండలనీ, దూరంగా కనిపిస్తోన్న సిటీ బస్సులనూ, జవాన్ని, పొలాల్లో పని చేసుకుంటున్న రైతాంగ జవాన్ని, టెలిఫోన్ స్తంభాలనీ చూస్తూ కూర్చున్నాను.

గోదావరి ఎక్స్‌ప్రెస్ వాల్తేరు స్టేషన్‌ని విడిచి నాలుగు నిమిషాలయింది. టైం చూశాను. అయిదూ యాభై రెండు. సాయంత్రమయ్యేసరికి పట్నం జీవితంలో అలసిపోనివారుండరనుకుంటాను.

గోవిందరావుగారులాంటి పిల్ల జమిందారులు తప్ప!

నా ఊహకి నాకే నవ్వు వచ్చింది. ఈ రోజు ఆయననిశ్చింతగా కుర్చీలో వెనక్కివాలి కూర్చున్నాడు. కళ్ళు సగం మూసుకున్నాడు. ఖరీదైన సిల్కు చొక్కా. గ్లాస్గో పంచె. చేతులకు ఉంగరాలు. మెడలో బంగారపు గొలుసు. అన్నీ వున్న మొహంలో రేఖామాత్రంగా దైన్యం కనిపిస్తోంది.

ఆ దైన్యం ఆయనకి డెబ్బయి ఏళ్ళ వయస్సు తెచ్చిందో, వారంరోజుల నుంచి వెంటాడుతోన్న ప్రాణభయం తెచ్చిందో నాకు అర్థం కాలేదు.

ఎంత ఆస్తి వుంటేనేం. ప్రాణభయం మనిషిని క్షణక్షణం హింసిస్తుందనే విషయం గోవిందరావుగారు నా దగ్గరకు వచ్చాకనే నాకు బాగా తెలిసివచ్చింది. నాకు గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో వెళ్ళే పనేంలేదు. ఈ రోజుకి. కేవలం గోవిందరావు గారికి అంగరక్షకుడిగానే వెళ్ళవలసివస్తోంది.

చేతిలో వున్న పెర్రీ మాసన్ నవల తెరిచాను.

"మిస్టర్ సౌజన్యారావ్!"

తలెత్తి చూశాను.

"మీ కళ్ళకి అనుమానించవలసిన వాళ్ళెవ్వరూ పెట్టెలోకి రాలేదు కదా?" అడిగారు గోవిందరావుగారు.

అనుమానించబడేవాళ్ళు ప్రత్యేకంగా బోర్డుకట్టుకుని రారు. ఆ మాటే అంటే ఆయన ప్రాణాలు అప్పుడే గుటుక్కుమంటాయి. అసలే రక్తపోటూ, షుగరూ ఉన్న రోగి ఆయన.

రాలేదన్నట్టు తల తిప్పాను.

గోవిందరావుగారు నిట్టూర్చారు. "చివరకు నా బ్రతుకు ఎంత అపాయంలో వున్నదో తల్చుకుంటే నాకే ఆశ్చర్యంగా వుంది. కాకినాడకి వెళ్ళడానికి కూడా నాకు ధైర్యం చాలడంలేదు" అన్నారు గోవిందరావుగారు.

నేను కంపార్టుమెంటు ఓరకంట గమనిస్తూ తలతిప్పకుండా ఆయననే చూస్తున్నాను.

నా మనసులో నిన్నటి విషయం మెదులుతోంది.

### 2

తలుపుమీద టకటక చప్పుడయింది.

బయటకు వెళ్ళడానికి అప్పుడే తలుపు తెరవబోతున్నాను. ఎవరొచ్చారా అనుకుంటూ తలుపు తెరిచాను.

గుమ్మం బయట డెబ్భైకి అటో యిటో వయసులో వుండే ముసలాయన ఎవరో నిలబడివున్నారు. ఆయన మొహం చెమటలు పడుతోంది. మెల్లిగా వణుకుతున్నారు.

"సార్! లోపలికి రావచ్చునా?" అడిగాడు ఆయన.

"యస్. రండి" అంటూ దారి యిచ్చాను.

ఆయన లోపలికి అడుగు పెట్టారు. ఆయనకి ఆసనం చూపించి నేనూ కూర్చున్నాను.

"మీరు డిటెక్టివ్ సౌజన్యారావ్‌గారనుకుంటాను" అడిగారాయన.

అవునన్నట్టు కళ్ళు మూశాను.

ఆయన నిశ్వాస విడిచి. "బతికాను. మీరే అయితే బతికినట్టే .. " అన్నాడు.

ఆయన వగరుస్తున్నారు. దాన్ని అణచుకోనివ్వడానికి అవకాశం యిచ్చాను.

"నన్ను గోవిందరావు అంటారు. లక్ష్మీ మైకా వర్క్స్ పేరు వినే వుంటారు. నన్ను ఎవరో చంపడానికి ప్రయత్నిస్తున్నారు."

"దేనికి?"

"అదే నాకు తెలియదు. అయిదు రోజుల క్రితం నేను ఒంటరిగా బీచ్‌కి వెళ్ళాను. సాయంకాలం పేళ నడిచి వెళ్ళడం నాకు పదేళ్ళ నుంచి అలవాటు. బీచ్‌లో కూర్చుండి కెరటాలు విరగడం చూస్తున్నాను. అకస్మాత్తుగా అల్సేషియన్ కుక్క ఒకటి మొరుగుతూ వచ్చి మీద పడబోయింది. నాకు ఏ మాత్రం గాయం అయినా అది మానడానికి నెలలు పడుతుంది షుగరుండడంతో. నామీద ఏ మందూ పని చేయదు. నా ప్రక్కగా వెళ్ళే యువకులు సహాయానికి దాన్ని తరమబట్టి అది నన్ను గాయపరచకుండా వెళ్ళిపోయింది తప్ప నన్ను నమిలి తినడానికే దాన్ని ఎవరో నా మీదకు వుసిగొల్పారు. తిరిగి వచ్చేటప్పుడు లారీ నా మీదమీదకు వచ్చేసింది. చటుక్కున ఎలెక్ట్రిక్ స్తంభం అడ్డం రాబట్టి అది నన్ను విడిచి దారి మళ్ళించుకు వెళ్ళిపోయింది. సౌజన్యారావుగారూ! ఇవి నా భ్రమలనడానికి లేదు. ఎవరో నామీద కక్ష గట్టారు. ఎందుకో మీరు తెలుసుకోవాలి. నా ప్రాణాలు కాపాడాలి."

నేను ఆలోచనలో పడ్డాను.

గోవిందరావుగారు మెల్లగా దగ్గి "నాకు నా ప్రాణాలంటే తీపి వుండి కాదు. ఇంకా ఎంతకాలం బతుకుతాను! కాకినాడలో మా అబ్బాయి వున్నాడు. ఇటీవల వాడి పేర రాసిన ఆస్తిని దగ్గరుండి ఒప్పచెప్పగలగాలి. కాకినాడ సమీపంలో పొలాలూ, ఓడిమామిడి తోటలూ వున్నాయి. నా ప్రాణాలమీద ఎవరికి ఆపేక్షగా వుందో వారికి మా అబ్బాయి కూడా బలికావచ్చునని నాకు తోస్తోంది" అన్నాడు.


"అలా ఎందుకనుకోవాలి?"

"నా తర్వాత మా అబ్బాయిని ఎన్నో రకాల హింసలు పెట్టి ఆస్తి రాయించుకునే

### నిజం!

ప్రతి రోజూ
నువ్వు
కాలేజీలో
ఏడిపించే చిన్నది
ఒకప్పుడు నిన్ను
ఏడుస్తూనే కన్నది:
రేపు నీ భార్య
ఏడుస్తూనే కనేది!!

—తన్నీడి గంగాధర్



ఎమ్. సత్యవతీ దేవి

# స్వయంకృతం

అవకాశం వుండకదా!"

"ఉండవచ్చు."

"అందుకే నేనూ భయపడుతున్నాను"

"మీకు ఎవరిమీదనయినా అనుమానం వుందా"

"అనుమానమా! నాకు పెద్దగా ఎవరితోనూ పని వుండదు. నా పనేదో నేను చేసుకుంటాను. నేను ఎవరికీ బాకీ లేను. ఎవరూ నాకు తిరిగి ఇవ్వవలసిన డబ్బు లేదు."

"హత్య చేయడానికి ఈ మాత్రం కారణాలు చాలవనుకుంటాను."

"మీరు రోజూ బీచ్‌కి వెళ్తారని హంతకులు లేదా మీ మీద హత్య చేయాలని ప్రయత్నించిన వారు కనిపెట్టి వుంటారు. మీ యింట్లో మీతో కలసి ఎవరు వుంటున్నారు?"

"నాతోబాటు తోట మాలి రంగన్న వుంటాడు. ఇక్కడి ఆఫీసు చూసుకుంటూ నేను వుండిపోయాను. కాకినాడలో బ్రాంచి తెరచి అబ్బాయిని అక్కడ వుంచి బిజినెస్ చూడమని చెప్పాను."

"రంగన్న తప్ప ఎవరూ బైటవాళ్ళు లేరా?"

"పనిమనిషి అంట్లు తోమి వంటచేసి పెడుతుంది. కారు డ్రైవర్ డ్యూటీ కాగానే వెళ్ళిపోతాడు!"

"సాధారణంగా మీలాంటి ఆస్తిపరులు వంటవాడిని పెట్టుకుంటారు."

"నిజమే! నాకు మగవాడి చేతి వంటలో ఏదో ఎబ్బెట్టుతనం కనిపిస్తుంది" గోవిందరావు కొద్దిగా చిరునవ్వు నవ్వబోయాడు.

నాతో మాట్లాడటం వలన ఆయన భయం కాస్త తగ్గిపోయింది.

"నేను మీకు ఏ రకంగా సహాయం చేయగలను?"

"నాకు విశాఖపట్నంతో యిక పనిలేదు. ఇక్కడి కంపెనీ మా అన్నయ్య కొడుక్కి రాసియిచ్చి కాకినాడ వెళ్ళి మా అబ్బాయి దగ్గర మిగిలిన జీవితం గడిపేస్తాను. దస్త్రావేజులతో నేను కాకినాడ చేరగలిగితే చాలు. అంతవరకూ మీరు నా ప్రాణాలు రక్షించాలి. ఫీజు విషయంలో మీ సంతృప్తే నా సంతృప్తి. హత్యా ప్రయత్నం చేసినవారెవరో రహస్యంగా దర్యాప్తు చేయాలి."

"రహస్యంగానా?"

"అవును. ఫలానా లక్షాధికారి గోవిందరావు మీద హత్యాప్రయత్నాలు జరిగాయని బయటకు పొక్కిందంటే నాకు చచ్చేటంత అవమానంగదా?"

"మీ అన్నగారి అబ్బాయి పేరు ఏమిటి?"

"సురేష్. ఇక్కడే మా ఆఫీసు వ్యవహారాలు చూసుకుంటున్నాడు."

"మెయిన్ బ్రాంచి అతడి కివ్వడంలో మీ అభిప్రాయం ఏమిటి?"

"నాకు ఈ మాత్రం భిక్ష పెట్టినవాడు మా అన్నయ్య ఏడాది క్రితం గుండె పోటుతో చచ్చిపోయాడు. ఆయన పట్ల నా అభిమానం గౌరవం ప్రకటించుకోవడం కంటె కృతజ్ఞత వెల్లడించుకోవడానికే ఆ నిర్ణయానికి వచ్చాను."

"ఐ సీ... సురేష్ ఎలాంటివాడు?"

"మీరు సురేష్‌ను అనుమానిస్తున్నారా?"

"లేదు. రొటీన్‌లో అడిగాను. అయినా సురేష్‌ని అనుమానించగలనని మీరు ఎలా అనుకోగలిగారు?"

"ఎటూ విల్లు రాశాను. ఇంతలో చనిపోయే వాడిలాగ లేననుకుని ఆ ప్రయత్నానికి సురేష్ పూనుకున్నట్లు మీరు అనుమానించారేమోనని!"

"మీ దృష్టిలో సురేష్‌ను అనుమానించదగిన సంఘటనలు ఏమైనా జరిగాయా?"

గోవిందరావుగారు తటపటాయించాడు.

"అబ్బే.... లేదు...." అన్నాడు చివరికి.

## ప్రేమ — స్నేహం

మనం ఒకరిని ఎందుకు ప్రేమిస్తామో, మరొకరిని ఎందుకు ద్వేషిస్తామో ఒక్కొక్కప్పుడు మనకే అర్థం కాదు.

—మహాత్మా గాంధి

*　*　*

లోకంలో స్వచ్ఛమైన ప్రేమే అరుదైతే నిజమైన మైత్రి మరింత అరుదు.

—లారోషే ఫౌకాల్డ్

*　*　*

మిత్రులు కాని, శత్రువులుకాని లేనివాడికి ప్రతిభ కాని, శక్తిసామర్థ్యాలు కాని లేనట్లే లెక్క.

—లావేటర్

*　*　*

ఇచ్చకాలు పలికే పదిమంది బూటకాలరాయుళ్ళకంటే నిన్ను నిజంగా ప్రేమించే మిత్రుడు ఒక్కడుంటే చాలు.

—జార్జి మాక్‌డొనాల్డ్

*　*　*

# సుభాషితాలు

సంకుచిత భావాలుగల స్నేహితుడికంటే దుర్మార్గుడైన శత్రువే మిన్న.

—మాదాం స్వెఫైన్

*　*　*

## పొరపాటు

ప్రతి వ్యక్తీ పరిశీలించేది ఎదుటి వ్యక్తి చేసే పొరపాట్లనే.

—డ్రయిడన్

*　*　*

మన చుట్టుప్రక్కల ఉన్నవారిలో కనిపించే వేయి తప్పుల కన్నా, మనలోని ఒక తప్పు అతి ప్రమాదకరమైనది.

—ఒక సూక్తి

*　*　*

మనిషికి పెట్టని కోట వంటిది చదువు కాదు—వ్యక్తిత్వం.

—స్పెన్సర్

*　*　*

వ్యక్తిత్వ సంపదకు ఆధారాలు రెండు: ఆలోచనాసరళి, పరిసరాలు.

—హెర్బర్ట్

*　*　*

## వ్యక్తిత్వం

మనిషి వ్యక్తిత్వానికి బాల్యమే పునాది. ఇది చివరివరకూ పెరుగుతూ ఉంటుంది.

—రూజ్వెల్ట్

సేకరణ :

—తమ్మినీడి సత్యప్రసాదరావు, అండలూరు

"కాకినాడ ఎప్పుడు వెళ్దామనుకుంటున్నారు ?"

"ఇంకా ఎప్పుడోనా ? ఇక్కడుంటే నా ప్రాణం ఎప్పుడు గుటుక్కుమంటుందో! రేపు సాయంత్రానికల్లా ఇక్కడ ముగించుకోవలసిన పనులు చూసుకుంటాను. చడీ చప్పుడూ కాకుండా గోదావరి ఎక్స్‌ప్రెస్సుకి వెళ్ళిపోదాం ! అయితే చిన్న రిక్వెస్టు !"

ఏమిటన్నట్టు చూశాను.

"మనం వెడుతున్నట్లు నేను ఎక్కడా చెప్పలేదు. మీరు ఎటూ చెప్పరు. అయితే గోదావరి ఎక్స్‌ప్రెస్‌కి మనం వెళ్ళేటంత వరకూ దయచేసి మీరు నాకూడా వుండాలి. మీరు ఎంత ఫీజు అడిగినా సరే !"

నేను గోవిందరావుగారి కళ్ళలోకి చూశాను. మరోసారి అయితే "ఎంత ఫీజు అయినా" అనే మాటకి కస్సుమని లేచేవాడిని. పెట్టుబడిదారీ మాటలు వినడం నాకు అసహ్యం. కాని గోవిందరావుగారి కళ్ళలో మృత్యుభయం!

నేను తలాడించడం మినహా ఏమీ చేయలేదు.

ఆయన లేవడానికి సిద్ధమయారు. నేను ప్రక్క రూంలోకెళ్ళి పిస్తోలు తీసి జేబులో పెట్టుకున్నాను. ఇంకా అవసరం అని తోచిన వస్తువులు ఎంచుకుని పాంటుజేబులో సర్దుకున్నాను.

ఇద్దరమూ ఇంటికి తాళంపెట్టి బయలుదేరాం.

"మీరు టాక్సీలో వచ్చారా?"

"అవును."

ఆయనకి సొంతకారులో ప్రయాణించడం యిష్టం లేదనే విషయం తెలుసుకోవడానికి అలా అడిగాను. నన్ను కలసినట్టు డ్రైవరుకు తెలియడంయిష్టం లేదన్నమాట. రోడ్డున పోయే టాక్సీ ఆపాను.

"సిరిపురం" అన్నారు గోవిందరావుగారు.

## 3

"ఇతడు మా డ్రయివర్ వేలాయుధం" అన్నాడు గోవిందరావుగారు.

నేను తల పంకించాను. పోర్టికోలో నిలబడి మాట్లాడుకుంటున్నాం. మాకు కొద్ది దూరంలో తోటమాలి రంగన్న మొక్కలకు నీళ్ళు పోస్తున్నాడు. తోటలో పూలు కోస్తోంది వంటమనిషి కాంతం.

"సురేష్ ఎక్కడుంటాడు?"

"మా అన్నయ్యగారింట్లో, 10, స్ప్రింగ్ రోడ్‌లో."

నోట్ చేసుకున్నాను....

"మీ అన్నయ్యగారు పోయి ఎంతకాలమయింది?" అడిగాను.

"ఈ డిశంబరుకి అయిదేళ్ళవుతుంది "

గోవిందరావుగారు నన్ను రమ్మని సైగ చేసి లోపలకు నడిచాడు. నేను ఆయనను అనుసరించాను. ఇద్దరమూ డ్రాయింగ్ రూంలో కూర్చున్నాం.

కాఫీలు సర్వ్ చేసింది కాంతం.

నేను కాఫీ కప్పు అందుకుంటూనే కాంతం వైపు చూశాను.

ఆమెకి ముప్ఫయి అయిదేళ్ళుంటాయి. చామన చాయ. బొద్దుగా వుంది. ఆమె నైలెక్స్ చీరమీద టూ బై టూ బ్లవుజ్ వేసింది. ఆమె మెడలో ఒంటిపేట బంగారపు గొలుసు తళ తళలాడుతోంది.

నేను ఆలోచనలో పడ్డాను.

కప్పులతో కాంతం వెళ్ళిపోయింది.

"ఇల్లు చూపించుతాను... రండి !" అన్నాడు గోవిందరావుగారు.

ఇద్దరమూ కలిసి అన్ని గదులూ తిరిగాం. ఆయన పడక గదిలో ఆగాం. ఆయన తలుపులు మూసి నా వైపు చూసి, "ఈ గది సౌండ్‌ప్రూఫ్ చేయించాను" అన్నాడు.

ఆయన వుద్దేశంలో ఏమైనా రహస్యంగా మాట్లాడుకోవచ్చును సుమా అనే సూచన నాకు అర్థమయింది. నేను గదిని పరీక్షగా చూశాను. గదిలో మొజాయిక్ చేసిన గచ్చు నున్నగా మెరుస్తోంది. గదిలో డబుల్‌కాట్ ప్రక్కగా టేబులూ కుర్చీ టేబులు మీద టేబులులాంపూ వున్నాయి. డబుల్‌కాట్ క్రింద వాడిపోయిన పూలు కనిపించాయి. నేను చటుక్కున చూపు మరల్చుకున్నాను.

నేను పడకగదిలోకి వచ్చిన ప్రయోజనం నెరవేరింది. గోవిందరావుకు కాంతంతో అక్రమ సంబంధం వుంది.

"సురేష్ దగ్గరకు వెళ్దామా?" అడిగాను.

ఆయన తలపంకించి బయటకు నడిచాడు.

ఇద్దరమూ ఆయన కారులో బయలుదేరాం. కారు స్ప్రింగ్ రోడ్‌లో ప్రవేశించింది. పదో నెంబరు యింటిముందాగింది. అప్పుడే ఇంటిమెట్లు దిగబోతోన్న యువకుడు కారును చూడగానే ఆగిపోయాడు.

"సురేష్!" పిలిచాడు గోవిందరావుగారు.

సురేష్ కారును సమీపించి డోర్ తెరిచాడు.

ఇద్దరమూ దిగాం. సురేష్ వెనక ఇంట్లోకి నడిచాం.


సురేష్ మా యిద్దరికీ కుర్చీలు చూపించి తానూ ఓ కుర్చీలో కూర్చున్నాడు.

"ఎక్కడికో బయలుదేరినట్లున్నావు!" అడిగాడు గోవిందరావుగారు.

"మీ దగ్గరికే చిన్నాన్నా!" అన్నాడు సురేష్.

నేను సురేష్‌ను పరిశీలనగా చూశాను.

అతడికి పాతికేళ్ళుంటాయి. ఎర్రగా




బలంగా వున్నాడు. డబ్బును మంచినీళ్ళ ప్రాయంగా ఖర్చుపెట్టేధీమా అతడి కళ్ళలో కనిపిస్తోంది. నీలం రంగు పాంటుమీద వైట్‌షర్ట్ టక్‌చేశాడు. కాళ్ళకి ఖరీదైన షూకళ్ళకి ఆకుపచ్చటి కళ్ళద్దాలు.

"వీరు నా ఫ్రెండ్. రేపటివరకూ మనింట్లోనే వుంటారు."

సురేష్ నన్ను విష్ చేశాడు. నేను పలకరింపుగా నవ్వి వూరుకున్నాను.

"మీరు కాకినాడ ఎప్పుడు వెళ్తారు?" అడిగాడు సురేష్

గోవిందరావుగారు తటపటాయించి. "ఒక వారంరోజుల్లో వెళ్ళాలనుకుంటున్నాను. ఏం?" అన్నాడు.

"అబ్బే...." ఏంలేదన్నట్టు తలతిప్పాడు సురేష్.

"నీకు రేపే ఇక్కడి ఛరం ఛార్జి అప్ప జెబుతాను. స్టాఫ్ అంతా నీకు తెలిసినవాళ్ళే కదా! అక్కౌంటెంటూ, మేనేజరూ నమ్మకస్తులు."

"........."

"డ్రయివర్ కారు తీసుకుని కాకినాడ వస్తాడు."

"మీరు కారులో వెళతారా చిన్నాన్నా?"

"వీలును బట్టి చూస్తాను."

గుమ్మం దగ్గర అలికిడయింది. తల తిప్పి చూశాను. ముసలావిడ నిలబడి వుంది

"మా వదిన...." అన్నాడు గోవిందరావుగారు.

నేను నమస్కారం చేశాను.

నా తలలో పరిపరి రకాలుగా ఆలోచనలు పోతున్నాయి.

గోవిందరావుగారు తన అన్న కొడుక్కి మెయిన్ ఆఫీసు వదలి తన కొడుక్కి బ్రాంచి ఆఫీసు వదులుతున్నాడు. తన కొడుకు పట్ల ఏ మాత్రమూ పక్షపాతం ప్రదర్శించకపోయినా అతడిని ఎవరో చంపబోయారు. గోవిందరావుగారికి తన వంట మనిషితో అక్రమ సంబంధం వుంది. తన వద్దకు ఆయన వచ్చిన సంగతిని కారు డ్రయివర్‌కి తెలియకుండా చేశాడు. ఆలోచిస్తే సురేష్ ప్రవర్తన కూడా విడ్డూరంగా వుంది. తనకి ఛరం వస్తోందన్న సంతోషం అతడి మొహంలో లేదు.

"ముసలాడు ఇవ్వకేం చేస్తాడు!" అన్న నిర్లక్ష్యం అతడి కళ్ళలో వుంది. గోవిందరావుగారి అన్న చనిపోయాడు.

తల విదిలించాను.

గోవిందరావుగారు పూర్తి వివరాలు చెప్పలేదు

పూర్తి వివరాలు చెప్పని క్లయింటును నేను స్వీకరించను.

ఆ తర్వాత నేను ఆయనతో కారులో కూర్చుండే వరకూ ఏం జరిగిందో నా మస్తిష్కం గుర్తించలేదు. నాకు లోపల మండుకు పోతోంది

"గోవిందరావుగారూ! మిమ్మల్ని నా క్లయింటుగా స్వీకరించడంలేదు" అన్నాను కారును ఆయన యింటి గేటు ముందు ఆపి.

గోవిందరావుగారు తెల్లబోయారు.

ఆయనకి ఒళ్ళంతా చెమటలు పట్టడం నేను గుర్తించాను.

"ఏం?" అడిగాడు ఆయన ప్రాణాలు పోతోన్నవాడల్లే.

"మీరు నాకు కేసుకి సంబంధించి పూర్తి వివరాలు యివ్వలేదు. సారీ! అలాంటి కేసు నాకు అనవసరం!"

"వివరాలా? అన్నీ చెప్పాను సార్!"

"సురేష్ మీ కొడుకు!"

"వ్హాట్!"

నేను ఆయనను సీరియస్‌గా చూస్తుండిపోయాను.

"సురేష్ నా కొడుకా? ఏమిటి మీరనేది?"

" ...."

"అతడు మా అన్నగారి అబ్బాయి!"

" ..."

"మాట్లాడరేం?"

" ...."

"అతడు నా కొడుకని మీకు ఎవరు చెప్పారు?"

"పోలికలు!"

గోవిందరావుగారు విండ్ స్క్రీన్ మీద తల వాల్చాడు.

"మూడో వ్యక్తిగా ఈ విషయం మా అన్నయ్యకి ఒక్కడికే తెలుసుననుకున్నాను!"

"మీ అన్నయ్య ఎన్నాళ్ళ క్రితం మరణించారో అబద్ధం చెప్పకుండా చెప్పండి!"

"పదిహేనేళ్ళకి పైన అవుతుంది!"

"ఎలా మరణించారు?"

"అంటే....?" గోవిందరావుగారు కళ్ళు తెరిచాడు. ఆ కళ్ళలో నాకు ఎర్రటి జీర కనిపిస్తోంది.

"..... .... ...."

"ఆయనది సహజమరణం!" గోవిందరావుగారు వణుకుతున్నారు. నేను మౌనంగా వుండిపోయాను.

"ఆయనకి గుండెపోటు వుంది!"

"........."

"నిజం సార్!"

నేను డోర్ తెరచి కిందకి దిగాను.

## గాయాల గ్రంథాలయం

ఎంత వింత హృదయం
    ఎన్ని వెతల నిలయం
తడి ఆరని సడి చేయని
గాయాల గ్రంథాలయం

వగచి వగచి వొకమారు
కొండ బరువు తూగుతుంది.
వలచి వలచి వొకమారు
వసుధనంత మోస్తుంది.

వలపు తలపు తాకగానే
తోటలాగ పూస్తుంది.
తలపు తలుపు మూయగానే
వొంటరిగా విలపిస్తుంది.

మురళించిన వేణువై
మధుసుధ వొలుకుతుంది
కెరలించిన భీమవై
హృది గదిని చేరుతుంది.

—మైత్రేయ

గోవిందరావుగారు చటుక్కున నా చెయ్యి పట్టుకున్నాడు.

"సురేష్ తన కొడుకు కాదని తెలుసుకుని ఆ దిగులుతో చచ్చిపోయాడు."

నేను తలూపాను

"ఆయన శారీరకంగా అసమర్థుడు!"

"మీకు వంట మనిషితో సంబంధం వుంది!" మరో బులెట్ ప్రేల్చాను.

గోవిందరావుగారు చెవులు మూసుకొని. ఆమె నా కూతురు వయసుది!" అన్నాడు.

"ఆమెకు మీ పడక గదితో ఏం పని?"

"ఆమె యింతవరకూ నా పడక గదిలోకి రాలేదు. ప్రమాణం చేస్తాను!"

నేను ఆయన కళ్ళలోకి చూశాను. ఆయన కళ్ళు దీనంగా నమ్మమన్నట్టు చూశాయి. ఆయన నిజమే చెబుతున్నాడా? నా అంచనా తప్పిందా? అయితే కాంతం ఆయన పడక గదిలోకి వచ్చిందన్న మాట నిజం! రావడమే కాదు. ఆమె ఎక్కువ కాలం గడిపి వుంటుంది.

ఒంటిగానా? ఎవరితోనైనా? గోవిందరావుగారికి ఆ సంగతి తెలియదా? తెలిసే అబద్ధమాడుతున్నాడా? అయితే ఎందుకు అబద్ధమాడుతున్నాడు? ఆ విషయం నేనే స్వయంగా తేల్చుకుంటే మంచిదేమో!

"మీకు కాంతం మీద అనుమానం ఎందుకు కలిగింది?" అడిగాడు గోవిందరావుగారు.

నేను మాట్లాడలేదు. మాట్లాడకుండా తిరిగి కారులో కూర్చున్నాను. కారు స్టార్ట్ చేశాను.

గోవిందరావుగారు నావైపు ఆశ్చర్యంగా చూశాడు.

"మీకు డ్రైవర్ ఇల్లు తెలుసా?" అడిగాను.

ఆయన తలూపాడు.

కారు కదిలింది.

## 4

సందు చివర కాచుకూర్చున్నాను. గోవిందరావుగారు తన కారు తీసుకుని వెళ్ళిపోయి గంట దాటింది. కారు డ్రైవర్ ఇంట్లో కాంతం కనిపించింది. ఆమెకోసమే ఇంత సేపూ కాచుకూర్చున్నాను నా అనుమానం నిజమే అయింది. కారు డ్రయివర్. కాంతం. తోటమాలి. సురేష్— ఈ నలుగురిలో ఏ ఇద్దరికో ముగ్గురికో లేదా అందరికినో దగ్గర సంబంధాలున్నాయి. గోవిందరావుగారిమీద జరిగే కుట్రతో సంబంధం వుంది.

కాంతాన్ని కార్ డ్రయివర్ ఇంట్లో చూశాక నా అనుమానానికి ఆధారం దొరికింది. అయితే కాంతం గోవిందరావుగారి దృష్టిలో పడలేదు. నాకు కావలసిందీ అదే!

నా ఆలోచనలకు ఆనకట్ట వేశాను.

కాంతం ఆ ఇంట్లోంచి బయటకు వచ్చింది.

నేను మెల్లగా కదిలాను.

కాంతం చక చక నడుస్తోంది. నేను ఆమెను కొద్దిదూరంలో వెంబడించసాగాను. కాంతం స్ప్రింగ్ రోడ్లోకి మళ్ళింది. పదో నెంబర్ యింటి ముందు నిలబడింది. గుమ్మంలో నిలబడిన సురేష్ ఆమెను చూసి నవ్వాడు. రోడ్డు మీదకి వచ్చాడు ఇద్దరూ కలిసి నడవసాగారు సురేష్ దారినపోయే టాక్సీని ఆపి ఎక్కి కూర్చున్నారు.

నేను మరో టాక్సీ చూసుకుని వెంబడించసాగాను.

సురేష్. కాంతం ఎక్కిన టాక్సీ గోవిందరావు గారింటి ముందాగింది. నేను కొంత దూరంలో టాక్సీ దిగి గోవిందరావు గారి యింటివైపు నడిచాను. పోర్టికోలో కారు లేదు అంటే గోవిందరావుగారు ఇంట్లో లేరన్నమాట!

టాక్సీ దిగి సురేష్. కాంతం ఇంట్లోకి నడిచారు. సురేష్ కాంతం నడుం చుట్టు చెయ్యివేసి లోపలికి వెళ్తూ కనిపించాడు.

గోవిందరావు గదిలో వాడిపోయిన పూలు కనిపించడంలోని అర్థం కనిపించింది. గోవిందరావుగారు నిజమే చెప్పి వుంటాడు. ఆయన గదిలో శృంగారం వెలగబెట్టేది సురేష్. కాంతం.

తోటలోకి చూశాను. తోటమాలి రంగన్న చుట్టకాల్చుకుంటూ వాళ్ళను గమనించనట్టు కూర్చున్నాడు అంటే ఈ కూటమిలో తోటమాలి ఉన్నాడన్నమాట. లేకపోతే సురేష్ ఇంత బహిరంగంగా కాంతాన్ని దగ్గరకు తీసుకోడు.

నేను వెనక్కి తిరిగాను. రోడ్డు మీదకు వచ్చాను నా ప్రక్కగా కారు ఆగింది. గోవిందరావుగారు నావైపు నవ్వుతూ చూశాడు.

నేను డోర్ తెరచి కారులో కూర్చున్నాను

"ఇంటికికాదు బీచికి పదండి!" అన్నాను.

"ఏం?" అన్నాడు ఆయన. డ్రైవింగ్ సీటు నాకు ఒప్పగించి. కారును ఉరికించాను.

"మీకు కార్ డ్రయివర్ మీద అనుమానం ఎప్పుడు వచ్చింది?" అడిగాను.

ఆయన ఆశ్చర్యంగా చూసి. "కనిపెట్టారన్నమాట!" అన్నాడు.

నేను గంభీరంగా రోడ్డువైపు చూడసాగాను.

"నామీదకు వచ్చిన లారీలో డ్రయివింగ్ సీట్లో అతడి మొహం కనిపించింది!"

"ఆ విషయం నాకు ముందే చెప్పివుంటే కొంత పని తగ్గేదికదా!"

"……………"

"ఆల్ రైట్! నా వూహాశక్తిని అంచనా కట్టడానికి ఆ విషయాన్ని దాచివుంచారు."


ఆయన తలూపాడు.

మృత్యుభయంలో సైతం తనకి రక్షణగా వచ్చే వ్యక్తుల సామర్థ్యాన్ని పరీక్షించడం

### సిగరెట్టు పెట్టె!

సిగరెట్టు రాజులకు కవచమై
ధూమపాన ప్రియులకు దేవతైన
ఆమె—
నా కవితాభరణాన్ని ధరించే
శ్వేత కన్నె!

—సాధనాల వేంకటస్వామి నాయుడు



మానవసహజం!

"డ్రయివర్‌తో కాకినాడ వరకూ కారు పంపటం కేవలం నాటకం! అతడి విషయంలో మీకు ఏమీ అనుమానం లేదన్న విషయం తెలియపరచడానికే!" అంటూ కారును బీచ్ రోడ్డులో ఆపాను.

## 5

"లావెటరీకి వెళ్తాను" అన్నాడు గోవిందరావుగారు.

ఆలోచనలకు అడ్డుకట్ట వేసి ఆయనవైపు చూశాను. ఆయనలేచాడు నన్ను రమ్మన్నట్టు అభ్యర్థనగా చూశాడు. నేనూ లేచాను. కంపార్ట్‌మెంట్ చుట్టూ మరోసారి పరిశీలనగా చూశాను. అనుమానించ దగ్గ వ్యక్తులెవరూ కనిపించలేదు

రైలు బయలుదేరి పావుగంటయినా కాలేదు. గోవిందరావుగారు అతి మూత్ర రోగి.

నేను నడవాలో ఆగిపోయాను. ఆయన లావెట్రీలో ప్రవేశించి తలుపు మూసుకున్నాడు.

నడవాలో ఎవరో ఒకరు వస్తూపోతున్నారు. నేను అందరినీ పరిశీలనగా చూడసాగాను. నావెనక ఎవరో కదిలినట్టయింది. రైలు వేగంతోపాటు లయగా వూగుతున్నాను. నా మనసు కీడును శంకించింది. చటుక్కున తలతిప్పబోయాను. అప్పటికే ఆలస్యమయింది.

నా మెడ మీద పిడుగుపాటు లాగా తగిలింది.

ముందుకు వాలిపోతుంటే నన్ను ఎవరో పట్టుకుంటోన్నట్టు తోచింది. అంతే!

కళ్ళు తెరిచేటప్పటికి నా సీట్లో కిటికీకి తలవాల్చి ఉన్నట్టు తెలిసింది. చటుక్కున ఎదుటి సీట్లోకి చూశాను.

గోవిందరావుగారు లేదు.

నేను అవయవాలను స్వాధీనంలోకి తెచ్చుకున్నాను. మెల్లిగా లావెట్రీ వైపు నడిచాను లావెట్రీ ఖాళీగా నన్ను వెక్కిరిస్తూ కనిపించింది.

లావెట్రీలో అంగుళం అంగుళం చొప్పున వెతికాను. తలుపు ప్రక్కనే గాజు పెంకులు కనిపించాయి. వాటిని జాగ్రత్తగ ప్రోగుచేసాను. అవి గాజు పెంకులు కాదు. ఆకు పచ్చని కళ్ళద్దాలకు సంబంధించిన ముక్కలవి!

నేను పళ్ళు బిగించాను.

నాకు తెలియకుండానే ముక్కు పుటాలు అదురు తున్నాయి. రైలు ఆగింది. తుని స్టేషన్ విద్యుద్దీపాలతో ప్రకాశవంతంగా వుంది.

సురేష్‌తో గోవిందరావుగారు పెనుగులాడి వుంటారు. అప్పుడే సురేష్ కళ్ళద్దాలు కిందపడి పగిలిపోయి వుంటాయి. పెనుగులాడిన గోవిందరావుగారు ప్రాణాలతో బయటపడి వుంటాడా? కంపార్ట్‌మెంట్ వెతికాను. నడవాలో చాలామంది కొత్త ప్రయాణీకులు తోసుకుంటూ ఎక్కుతున్నారు. నేను కూర్చొన్న సీట్లో వున్న ప్రయాణీకులను అడిగాను. ప్రయాణీకులు

### రిజర్వేషను

ఆనాడే గాంధీజీ
అన్నారు పునర్జన్మ
అంటూ వుంటే
హరిజనుడై పుడతానని
ఆయనకు ముందే తెలుసు
రాబోయే రిజర్వేషన్ల గురించి.

—బి. వేణుగోపాలకృష్ణ




తల వెంట్రుకలు రాలుటకు కారణము పేలు

పేలను, ఈరులను నశింపజేయుటకు కెన్‌జ్ వాడండి. సువాసనతోకూడిన పేలనాశిని కెన్‌జ్ హెయిర్ ఆయిల్‌ను వాడి మీ కేశములను కాపాడుకొనండి.

కెన్‌జ్
పేలనాశిని మందు
దీనిలో ఈరులను నశింపజేయు బెన్‌జోకెయిన్ ఉన్నది.

నిర్భయముగా వాడుటకు వీలైనది




PHARM PRODUCTS
ఫార్మ్ ప్రోడక్ట్స్
తంజావూరు-613 007 తమిళనాడు
అన్ని జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు కావలెను.

Chhaya/PP/222A

## కాలమే వాటని కథ

"ఒరేయ్! లే! లేచి చదువుకో!"

"లేస్తాన్లేమ్మా! పరీక్షలకింకా టైముంది!"

"ఒరేయ్! ఇవాళ కాలేజీ లేదుకదా! వెళ్ళి కరెంటు బిల్లు కట్టి రారాదూ"

"కట్టొచ్చులెండి నాన్నగారూ! ఇంకా చాలా టైముంది!"

"మొన్న పత్ర ఎడ్వర్‌టయిజ్‌మెంట్లకు అప్లయ్ చేశావంట్రా?"

"అబ్బబ్బ! చేస్తాన్లేమ్మా! అంత తొందర ఏమంది?"

"ఇంటర్వ్యూల కోసం ప్రిపేరయినట్లు కనపడ వేంరా!"

"ప్రిపేరయినా. కాకపోయినా ఒకటే నాన్నగారూ!"

"పిల్లాడి సీటు సంగతి కాన్వెంట్‌లో కనుక్కోమని వారం నుంచి చెప్తున్నాను. ఇవ్వాళైనా కనుక్కున్నారా, లేదా?"

"అబ్బబ్బ! కనుక్కుంటాలేవే విసిగించకు! నాకా మాత్రం తెలీదా!"

## బద్ధకం

"పంచదార అయిపోయింది. తెమ్మని చెబితే తీసుకురారేమిటి! ఎంతకని బదులు చేసేది?"

"నన్ను వేధించకపోతే నువ్వెళ్ళి తెచ్చుకో రాదా ఏం?"

"అదేమిటయ్యా! ఎన్నాళ్ళని ఆ ఫైలు పెండింగులో పెట్టేస్తావు? అర్జెంటని చెప్పానా! మరీ ఇలాగైతే ఎలా?"

"ఇవాళ సాయంత్రానికి అయిపోతుంది సార్!"

"రేడియో పాడయింది! రిపేరు చేయించరా?"

"అన్నీ నాకు చెప్పకపోతే అబ్బాయికిచ్చి పంపకూడదా బజారుకు?"

"ఏమండీ! అమ్మాయి పెళ్ళి విషయం ఆలోచించరేమిటి?"

"తీరిగ్గా ఆలోచించవచ్చు లేవోయ్! ఇవాళ పిక్చరుకు వెళ్దాం పద"

"ఏమండీ! మనవడికి ఉంగరం సంగతి ఏం చేశారు?"

"చూద్దాంలే!"

"బాబూ! ఇక వెళ్దామా!

"వెళదాములే!.... ఆఁ .... ఎవరునువ్వు ఇంతకీ?"

"నేనా! మృత్యువును .... వాయిదాలు లాభం లేదు. ఇంకా బద్ధకమేమిటి పద!"

"అయ్యో! అయిపోయిందా జీవితం! నేనెప్పుడు జీవించాను?"

—'చెందూ'

ఎవరి గొడవలో వాళ్ళున్నారు.

అనకాపల్లి దాటాక నన్ను ఎవరో నడిపించుకుంటూ వచ్చి సీట్లో కూర్చోబెట్టారట. ఆ వ్యక్తిని వాళ్ళు వర్ణించారు. వాళ్ళ వర్ణన సురేష్‌కి సరిపోయినట్టు నాకు తోచింది.

నేను ముందుకి వెళ్ళడమా, వెనక్కి నడవటమా ఆలోచనలో పడ్డాను. గోవిందరావుగారు నన్ను నమ్ముకుని బయల్దేరాడు. లాభం ఏముంది? ఆయన దుండగుల చేతికి చిక్కాడు.

నా గుండెలు దడదడలాడాయి.

గోవిందరావుగారిని చంపి రైలు లోంచి తోసేశారేమో! నడవాలోంచి చీకట్లో బయటికి తోసినా ఎవరికి తెలుస్తుంది? ఎవరైనా చూసినా ఏంపట్టించుకుంటారు? ఈదేశంలో వున్న మనుషుల హెచ్చుభాగం ఏమాత్రమూ సామాజికస్పృహ లేనివాళ్ళు! సమయంవస్తే ధర్మ పన్నాలు ఒప్పచెబుతారు.

నేను వెనక్కి వెళ్ళి ఏమీ ప్రయోజనం లేదు. కాకినాడ వెళ్ళి గోవిందరావుగారి అబ్బాయిని అయినా ఈ దుండగుల బారి నుంచి కాపాడాలి!

సురేష్ ముఠా ఈ రైలులోనే వుండి వుంటారు. నేను వాళ్ళను విశాఖపట్నంలోనే అదుపులో పెట్టే ప్రయత్నానికి గోవిందరావుగారే అడ్డుపడ్డాడు.

"ఎవరి కర్మను వాళ్ళే పోతారు శిరీష్ గారూ!" అంటూ కర్మ సిద్ధాంతాన్ని వల్లించాడాయన.

నేను నిట్టూర్చాను.

ఆయన తన కర్మసిద్ధాంతానికి తానే బలయిపోయాడా? రైలు సామర్లకోట స్టేషన్‌లో ఆగింది.

వాచీ చూసుకున్నాను.

రాత్రి 8 గంటలయింది.

## 6

"చేతులెత్తు, కదలకు!"

నేను మాట్లాడకుండా చేతులెత్తాను. నా మీద యిలా దాడిజరగడానికే ఈభవనంలో అడుగుపెట్టాను ఈ భవనం కింద అంతస్తులోనే గోవిందరావుగారి ఫరం బ్రాంచి ఆఫీసువుంది ఈబ్రాంచినే ఆయన కొడుకు చంద్రం నడుపుకొంటున్నాడు.

"స్పృహరాగానే నువ్వు వెనక్కి వెళ్ళిపోయి శవాన్ని వెతుక్కుంటావనుకున్నాను. కాని నువ్వు ముందుకే వచ్చావు. పులిబోనులో ఇరుక్కున్నావు"

అడుగుల చప్పుడు నన్ను సమీపిస్తోంది.

"చంద్రం! అతడి జేబులు తడుము."

అన్నాడు అతడు. నేను ఆశ్చర్యపోలేదు.

ఇక్కడున్న చంద్రం గోవిందరావుగారి చంద్రం కాదు. అందుకే ఆయన ఇక్కడికి రాకుండా అడ్డుపడబోయాడు. నాకా సంగతి ముందే తెలుసు.

ఒక యువకుడు నా ముందుకు వచ్చి నా జేబులు తడమబోయాడు.

"పిచ్చివేషాలు వేయకు! కాల్చేస్తాను!" వెనక పిస్తోలు పేలింది. టప్‌మంటూ బులెట్ టేబుల్‌లో దూరబడింది టేబుల్ నాకు ఎడంప్రక్క దూరంగా వుంది. అంటే ఈ క్షణంలో పిస్తోలు నాకు ఎడంప్రక్కగా గురిపెట్టి వుందన్నమాట!

నేను క్షణంలో తయారయాను. నా దుస్తులు తడమబోతున్న నకిలీ చంద్రాన్ని నడుం దగ్గర పట్టుకుని చటుక్కున వెనక్కి విసిరాను. కెవ్వుమన్న అరుపూ. కింద దబ్బుమన్న చప్పుడూ. పిస్తోలు కిందపడి కంగుమన్న చప్పుడూ వినిపించాయి.

## కొలువు!

అసహ్యించుకునే  
చీకటి 'నలుపు'లో  
తారల తళతళ —  
అందరు మెచ్చుకునే  
'పచ్చ'ని పసిరికలో  
పసిరిక పాముల జర జర!

—ఖ్రమొద్దీన్

నేను వెనక్కి తిరిగి వాళ్ళిద్దరి మీదకు దూకాను. అందిన వాళ్ళను అందినట్టు బలంగా తన్ని పిస్తోలు అందిపుచ్చుకున్నాను. సురేష్, చంద్రం యిద్దరు మూలగసాగారు. ఇద్దరినీ జేబులోంచి తీసిన నైలాన్ తాడుతో కట్టిపడేశాను. చెంపలు వాయించాను.

చిగుళ్ళు పగిలి రక్తం కారుతోంది.

"చంద్రం ఎక్కడ?"

సురేష్ మూలుగు ఆపి "రూం నెం 25, పారడైజ్‌లాడ్జి" అని కళ్ళుమూసుకున్నాడు.

"గోవిందరావుగారిని ఏం చేశావు?"

"వైజాగ్‌లో బంధించాను."

"కృతఘ్నుడా? ఎందుకిలా చేశావు?"

సురేష్ మూలుగుతూ, "నేను అక్రమ సంతానం అని ముద్రపడడానికి మా చిన్నాన్న కారణం! అందుకే ఇలా చేశాం! కాకినాడలో ఫరమ్ కూడా నేనే స్వాధీనం చేసుకోవాలనుకున్నాను" అన్నాడు.

నేను టెలిఫోన్‌వైపు నడవసాగాను.